
కీర్తనలు

# కృష్ణ దాసి-మధుర భక్తి గేయములు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# కృష్ణదాసి

[మధుర భక్తి గేయములు]



రచన:

పి. దుర్గారావు, యం.ఓ.యల్.

# వినయ వాక్యము

తెలుగు కవితామతల్లికి యీ పుస్తకము పదునైదవ పూజాపుష్పముగా నర్పించుచున్నాను.

వృత్తిచేత తెలుగు బోధించు నుపాధ్యాయుడ నగుట చేతను, స్వల్పమైన సాహితీ పరిచయము గలుగుటచేతను, చిన్నచిన్న సాహితీగ్రంథములను అప్పుడప్పుడు ప్రచురించు చున్నాను.

ఆ పుస్తకములతో కొన్ని భక్తిగీతములు, నాటికలు, వచన గేయములు. ఆ పుస్తకములు ఎంతవఱకు జనరంజకములో, సాహితీకోవకు జెందునో తెలియదు. అయినను కొందఱు ప్రముఖ వ్యక్తులు, సాహితీవేత్తలు ఆ పుస్తకములను ప్రశంసించుచు నుత్తరములు వ్రాసిరి. వారలకు కృతజ్ఞుడను.

ప్రస్తుతము కొన్ని కృష్ణభక్తి గీతములు గురజాడ వారి ముత్యాల సరాలకువలె నేర్చి కూర్చితిని. ఈ భక్తిగేయములు రసజ్ఞులకు నేమాత్రము ఆనందము గలిగించినను ధన్యునిగా భావించుకుందును.

— రచయిత.

# మురళి నాదము

మురళి నూదుట యెవ్వరో కద
ముద్దు లొలుకగ పాడు చెవరో!
నవనవోజ్జ్వల భంగిమలతో
నాట్యమాడుట యెవ్వరో కద!

రంగురంగుల పూలమాలగ
రమ్యమగు వెన్నెలల గుడియుచు
కోటిజ్యోతుల ప్రభలతో నను
గూడి పులకల ముంచు చెవరో!

చిలుక పలుకుల చిత్రములుగా
కొసరి కోకిల పాడునట్టుల!
మాటిమాటికి మధుర వేణువు
నూటిగా వినిపించు చెవరో!

అంతరంగము నావరించి
అంగముల భంగముల రేపి!
నిండు మనసును గలత బఱచుచు
నీటుగా జూచేది యెవరో!

నా మనోహరు డల్లదే చెలి!
నవనీత చోరుడు అల్లదే!
కడిమిచెట్టున చాటు నిలిచిన
కమ్మగా బాడేటి కృష్ణుడు!

కృష్ణ దాసి

# వెలుగులో

వెలుగులో నే వెలుగు తీగై
విరిసి పులికే దెన్నడో మరి!
పూవు పూవున తావినై నే
పలకరించే దెన్నడో!

ఈ శరన్నవ రాత్రులందున
ఈ మహోత్సవ జ్యోత్స్న లందున!
పాలపిట్టగ పరవశించీ
పరుగులెత్తుట యెన్నడో!

నింగి నీలాంబరము నందున
పొంగి మది సుహ్వాంగి చెలగుచు
రంగురంగుల యింద్ర ధనుసుగ
రవలు చిందుట యెన్నడో!

బంధనములను బరువులను విడి
భవ్యరూపము నొందు టెప్పుడో!
అణువు నణువున యావరించిన
యఖిలమూర్తిని బొందు టెప్పుడో!

విశ్వవీణకు తంత్రినై నే
విమల గీతము పాడు టెప్పుడో!
మురళి నూదెడి గోపబాలుని
ముద్దు మోమును జూచు టెప్పుడో!

కృష్ణ

# కన్నె రావే

కన్నెరావే! పరుగు పరుగున
పొన్న రావే తీయ తీయన!
చిన్ని కృష్ణుని మురళీ స్వనముల
చేరి విందము చెవుల విందుగ!

పొన్నచాటున చేరి కృష్ణుడు
చెన్నుగా తన మురళి నూదుచు!
మధుర మోహన గీతిఁ బాడుచు
మానినీ! విను మనల బిలిచెను!

రాసక్రీడల సమయ మాయెను
రాత్రి వెన్నెల పూవులాయెను
కాలి యందెలు ఘల్లు మనగా
కదిలిరావే! విభుని జేరగ!

భువిని సుఖము లవెందుకే సఖి?
భూరి భోగము లెందుకే చెలి?
ముక్తి నిచ్చెడి మోహనాంగుని
మోము ముద్దిడ వేగ రావే.

రాత్రి గడచిన మఱల రాధిక
రమ్య మురళిని వినగ బోమిక
రాసక్రీడల నాడి నాథుని
రమ్యమూర్తిని తీసమాడను!

దాసి

# నిదుర లేవే

నిదుర లేవే! కదిలి రావే!
నెచ్చెలీ! తెలతెల్ల వారెను!
తూర్పు దిక్కున నరుణరేఖలు
తోచెలీ! మొలకెత్తె కనుగొను!

చిన్ని కృష్ణుడు నిదుర లేచెడి
చెలియ! సమయము గాకమునుపే
పదము లొత్తుచు మేలుకొలుపుచు
పారవశ్యము చూఱగొందము!

మేలి కిన్నెర మేళవించి
మేలుకొలుపగ వేగరావే!
అధర మదరగ తనువు పులకల
యతివ! చేరుద మాత్మ నాథుని!

పద్మములు వికసించె సరసుల
పాదపము లవె పూలు రాల్చెను
మలయమారుత మందు ప్రకృతి
చెలగి యూయల నూగ సాగెను!

నల్ల కలువల కనులు తెఱచి
నాతి! కృష్ణుడు మనల జూచును!
కర్మబంధము లన్ని విడివడ
కదులు వేగము, ప్రభుని కలియగ!



కృష్ణ

# ఆలసింపకు!

ఆలసింపకు! తామసింపకు!
అతివ! కృష్ణుని రాసక్రీడకు!
నిన్ను వెదుకుచు చిన్నబోవును
నీవు లేవని మనసు కుందును,

నిన్న మొన్నటి ప్రేమ కాదిది!
కన్నె! కలకాలముల నాటిది!
అలక లిక జాలింపవే సఖి!
అలరి కృష్ణుని సజ్జ జేరుము!

తనువు నందున తనువు గాదా?
మనసు నందున మనసు గాదా?
వేఱుబడి యిటు వెతల నందుచు
కాఱు మబ్బుల కథల నుంటివి!

నిన్ను గూడగ పొదల మాటున
నీ మనోహరు డల్లదే చెలి,
మురళి నూదెడి ముద్దు కృష్ణుని
మోము జూడవె! ప్రియ సఖీ!

కంట నీ రిక రాల్పు టుండదు
కటిక వేదన లింక యుండవు!
అలరి నీ విభు నాత్మ ముక్తివడి
అంద మానందమును బొందవె!

# వన్నెలా వగలాడి

వన్నెలా వగలాడి నమ్మా!
చిన్నికృష్ణుని చెలియ నమ్మా!
అల్లిబిల్లిగ నల్లనయ్యతొ
ఆడుకున్నా అదెవ నమ్మా!

రాసక్రీడల నాడి పాడి
రంగు మీరగ వసంతాలను
తేలి తూలిన రాత్రు లందలి
ఏపి కథ లేమి మఱతునమ్మా?

పున్నమి వెన్నెల రేయిని
సన్నగా వేణువును నూదెడి
చిన్నికృష్ణున తోడి నృత్యము
చేసినట్టి పొలతి నమ్మా!

కన్నులను కన్నులను కలిపి
కలిపి చేతులు కూడిమాడి!
పొన్నచెట్టున నీత కృష్ణుని
పొందు గూడిన గోప కాంతను!

నన్ను మఱచిన నాథు గూడగ
నాతి! నే తపియించు చుంటిని
నిన్న మొన్నటి వలపు కాదిది
జన్మ జన్మల ప్రేమ బంధము!

# చెలియ

చెలియ! నన్నిక నిలుపబోకే
సఖియ! నన్నిక పిలువబోకే
అమల రూపుని హత్తుకొనగా
అతివ! నే జను చుంటినే!

ఆటుపోటుల నన్ని గడిచీ
కోటిజన్మల యలల దాటీ
అవత లొడ్డున హరిని జేరగ
హంసవలె నే నఱుగు చుంటిని!

కొండలను గుట్టలను నెక్కి—
కోనలను మిట్టలను దాటి
నిర్జనంబై నట్టి భూమిని
నిఖిల పతి నే జేరు చుంటిని!

అందమగు వనములను నడిచీ
చందమగు సరసులను గడిచీ
సుందరుం డగు చిన్ని కృష్ణుని
చూడబోవుచు నుంటినే చెలి!

విడిచి వచ్చిన ప్రణయ మూర్తిని
వేయి కనులను జూడ నీవే!
అడుగులకు వే ప్రణతులను నిడి
కడిగి నను బూజింపనీవే!

# మత్స్య మయి

మత్స్యమయి సోమకుని జంపిన
మాధవా! యిక నిదుర లేరా
ముక్తి నడుగగ జేర వచ్చిన
భక్తులను గని యాదరింపుము!

బ్రహ్మ ముఖముల వెడలి విరిసిన
పరమమగు వేదముల ద్రుచ్చిలి,
వార్థి దాగిన యసుర గూలిచి
వసుధ భారము దీర్చినాడవు!

వేదముల నల యజున కొసగి,
వేదమార్గము జక్క చేసితి
సురల మునులను రక్ష జేసిన
సుజన మానస! లోక రక్షక!

మేలుకొని మ మ్మేలుకోరా
మేల మాడకు, గేలి సేయకు,
పదములను మది నమ్మి మొఱలిడు
భామలము, నీ ప్రతిమలమురా,

భక్తి నీ గీతముల బాడుచు
రక్తి నీ సేవలను జేయుచు
చిత్తమందున నిన్ను దలపుచు
హత్తుకొన నిను వేచియుంటిమి,

## మందరము

మందరము మూపున ధరించి
మధుర మోహిని రూపు దాలిచి
సుధను సురలకు బంచి యిచ్చిన
సుందరాంగా, నిదుర లేరా!

పాలసంద్రపు నలల పైనీ
కూలు మందర గిరిని, కూర్మపు
రూపు దాలిచి మూపుపైనీ
యేపుగా నిలిపితివి కృష్ణా!

సురలు నసురులు గిరిని తఱచగ
చోద్యముగ యా పాల కడలిని
అమృత భాండము నుద్భవింపగ
ఆహరింపగ సురల కిచ్చితి!

ముగ్ధమోహిని రూపు దాలిచి
మోద మలరగ నటన సలుపుచు
అందముల నసురులకు జూపుచు
అమృతము సురలకును బంచితి!

ఇన్ని జేసిన వేద విదుడవు
ఎన్నుకొంటిమి నిన్ను బతిగా
మేలుకొమ్మని పాడు చుంటిమి
మేదినీశా, వందనమురా!

# భక్తుడగు

భక్తుడగు ప్రహ్లాదు గాచిన
పరమ పురుషుడ వీవె కృష్ణా
కుటిల రక్కసు కుక్షి చీలిచి
కూర్చితివి లోకముల శుభములు!

అణువు నణువున హరి గలండని
యార్తుడగు ప్రహ్లాదు డనగా
నఖిల మంతట నావరించి
యాదుకొంటివి యసుర బాలకు!

స్తంభమున నుదయించి దానవు
దంభమును హరియించి నావు!
అఖిల జగముల యార్తి మాన్పి
యభయ మిచ్చిన శాంతి ప్రదుడవు!

వేగు చుక్కచె తూర్పు దిక్కున
విమల రేఖలు విరియసాగెను
హారతులతో నంజలులతో
నలరి వచ్చిన యబలలమురా!

నిన్ను నమ్మిన కాంతలమురా,
నిత్య శుభముల వేడుకుంటిమి
కలువ రేకుల కనులు దెరచి
గాంచరా మము చిన్నికృష్ణా!

## వటుడవై

వటుడవై వేదములు చదువుచు
వరుసగా మూ డడుగు లడిగి
బలిని పాతాళమున కంపిన
ప్రభుడ వీవే చిన్ని కృష్ణా!

అదితి గర్భమునం జనించీ
యమరనాథున కభయ మొసగీ
సురల బ్రోవగ యాచకుడవై
చోద్యముగ బలి కడకు బోతివి!

ఒక్క పదమున భువిని గప్పి, మ
ఱొక్క పదమున దివిని, వేఱొక
పదమునను బలి శిరమునను నిడి
భవ్యపదమును కరుణ నిచ్చితి!

కల్ల కపటము లేమి యెఱుగము
వల్లభునిగా నెన్నుకుంటిమి
హృదయ పద్మమునందు నిలుపుచు
సదయ! నీ దయ గోరుచుంటిమి!

గోపకాంతల మనసు దలచుచు
దాపబోకుర, ముద్దు మొగమును
ఆపలేముర నీదు విరహము
ఆర్త రక్షణ! యాదుకోరా!



కృష్ణ

# పరశురాముడవై

పరశురాముడవై జగంబుల
బాధ మాన్పితి చిన్నికృష్ణా!
మత్తులగు రాజులను మాడిచి
మౌనులను, సుజనులను గాచితి!

తాపసికి జన్మించి వీర్యప్ర
తాపములతో రాజ సంఘము
నిరువదొక మారులు జయించిన
వీర రుద్రుడ వీవె కావా?

క్షాత్రమున రాజ్యము జయించి
పాత్రు లని భూసురుల కిచ్చితి
దండి రాజుల రక్తధారల
తండ్రికర్ఘ్య మొసంగినావవు!

కమలములు సరసులను విరిసెను
కలువ భామలు మొగము దాచెను
మింటి చుక్కలు మాయ మాయెను
మేలుకోరా! చిన్ని కృష్ణా!
వేడుకో లిదె! వేగ రారా!
పాడుచుంటిమి పరవశులమై
ఆడుచుంటిమి వివిధ రీతుల
ఆత్మ విభు మ మ్మేలుకోరా!

బా సి

# ధరణి భారము

ధరణి భారము దీర్చుటకునై
ధర్మమును స్థాపించుటకునై
దేవకీ గర్భమున బుట్టిన
దేవ! నీ కిదె వందనమురా!

పూతనాది రక్కసులను
బూది జేసితి వంత నాడే
దుష్టుడగు ఆ కంస మామను
చేష్ట లుడిగించితివి కృష్ణా!

గోపబాలుర గూడి యాడితి
గోప కాంతల గూడి పాడితి
రాసక్రీడల నాడి పల్లెను
రమ్యమగు స్వర్గముగ జేసితి!

భక్తులల్లదె శంఖ నాదము
భక్తిగీతల మత్తు లగుచును
ముక్తి నడుగగ వచ్చినా రదె
రక్తి కనులను విప్పవయ్యా!

కాంతులను కరుణింపవయ్యా!
కటికదనమును మానవయ్యా!
కమ్మనగు నీ దయను జూపి
కడలి దరి మము జేర్పవయ్యా!

కృష్ణ

# ఒక్క మాట

ఒక్క మాటా, ఒక్క బాణము
ఒక్క పత్ని వ్రత మటంచును
ఆశయములను చాటుటకునై
యవతరించిన వేదమూర్తి!

దుష్టులను నిల పరిహరించి
శిష్టులను కరుణింప వేగము
రమ్యమగు రామావతారము
రహివహించిన చిన్ని కృష్ణా!

రావణాదుల జీల్చి చెండుచు
రక్కసుల బరిమార్చి ధరణిని
సత్యమార్గము నందు నడిపిన
నిత్య నూతన! విశ్వరూపా!

అఖిల రూపము లెత్తినట్టి
నిఖిల మూర్తివి నీవె కావా?
నిదుర లెమ్మిక కనులు తెఱచి
నీటుగా మమ్మేలు కోరా!

మల్లె మాలతి పొగడ దండలు
మంగళంబగు ద్రవ్యములతో
చిన్న కృష్ణా! తెచ్చినారము
కన్నెలము మమ్మేలుకోరా!

దాసి

# హింస చేయకుడు

హింస చేయకు మని వచించి య
హింసయే మార్గమ్మటంచును
విశ్వమంతట విమల ధర్మము
వెలయ జేసిన దీప కృష్ణా!

పరుల కపకారమును జేయక
పరుల కుపకృతి జేయు డనుచును
సత్యమార్గము ధర్మ మార్గము
సాత్వికత్వము నాటినాడవు!

ధర్మమే శరణ మ్మటంచును
సంఘమే శరణ మ్మటంచును
విశ్వమంతట వేయి గొంతుల
విప్పి జెప్పిన ధర్మమూర్తి వి!

వటువు లల్లదె సామగానము
పటువుగా గానమును జేయుచు
విశ్వ విభు! ఇక లెమ్మ లెమ్మను
విమల స్వరముల ధ్వనులు వినుమా!

భామలము! ప్రేమలము! స్వామీ!
లేమలమురా! చిన్నికృష్ణా!
సర్వమును నీ కొసగినట్టి
సఖియలము గనుగొనుము కృష్ణా!

# కల్కి రూపము

కలికిరూపమునెత్తి జగముల
కరుణ బ్రోచెడి వీర పురుషా!
అవతరించుడు వసుధ జాతికి
యార్తులను గణింపు కృష్ణా!

దుష్టసంఘము పరిహరింపగ
శిష్టులను కరుణించుటకునై
వీరఖడ్గము దాల్చి యీ భువి
విమల స్వర్గము చేయుదువుగా!

తురగ మెక్కుచు కదనుద్రొక్కుచు
తొలగజేయుచు దుష్టకూటమి
ధూమకేతువు వలె జరించుచు
ధూళి చేయుదు వట, యధర్మము!

ఝల్లుమని యదె తెల్లవారెను
భానుబింబము గానవచ్చెడి
గోపబాలురు గోలజేయుచు
గూడి నీకై వేచియుండిరి!

సరసితో స్నానముల నాడి
సఖియలము ద్వారమున నిలిచిన
నిండు దోసిలి కుసుమములతో
నీదు రాకకు వేచియుంటిమి!

# ఘల్లు ఘల్లున

ఘల్లు ఘల్లున కాలి యందెలు
కదులునట్లుగ యాడవే
పరవశించీ కోకిలకు వలె
పాట పాడవె ప్రియసఖీ!

గోవులను మేపుటకు నిచటికి
గోపబాలుడు వచ్చునే
వేణు వూదుచు విమల స్వరముల
వేయిపాటలు పాడునే!

విశ్వమోహన విమలరూపము
వేడుకలరగ జూతమే
అడుగులకు వే ప్రణతులను నిడి
యాత్మవిభు గనుగొందమే!

మధురకోమల గీతికలతో
మంజులంబగు నటనలన్
ఆడిపాడి యందుకొందము
ఆ మనోహరు రూపమున్.

వేయిజన్మ లవేందుకే చెలి?
వేయికర్మ లవెందుకే?
చిన్నికృష్ణుని నీడ జేరిన
చీకు చింతలు మాయునే!



కృష్ణ

## కలువ కన్నుల

కలువ కన్నుల కలికి రావే
చలువ వెన్నెల లేమ రావే
అందమగు నీ వసంతములో
నాడుదము శ్రీకృష్ణ తోడుత!

రంగురంగుల పూలు విరిసెను
రమ్యమగు పుష్పాళులు రేగెను
ఝుమ్మఝుమ్మని పాటపాడే
తుమ్మెదల వీక్షింపవే సఖి!

మలయపవనము లీవసాగెను
మంజులంబగు సుగంధములను
కోకిలల శుభ శ్రుతులతో వని
కోటికాంతులు వెల్లి విరిసెను!

సుందరాంగుల జంటగూడుక
సురుచిరంబగు భంగిమలతో
నెమిలిపింఛము కదిలియాడగ
నృత్యమాడెడి కృష్ణుగూడగ!

వేయిజన్మల విరహబాధల
నోపలేమని విన్నవింతము
తీయతేనియ మురళిస్వనముల
తేలిపోదము సఖియ రావే!

నా సి

# కనులు మూసిన

కనులుమూసిన కనులు తెరచిన
కానిపించును మురళికృష్ణుడు
ఎన్నిజన్మల బంధమో యిది
కన్నెనే నెటు విప్పి జెప్పుదు?

చల్లగాలుల పిల్లగాలుల
దల్లడిల్లుదు కల్ల కాదే
వెన్నెలను గని వన్నె తరుగుదు
చిన్ని నవ్వులు మాయమగునే!

మల్లెపూవులు మంచిగంధము
మదికి ధూరము లాయెనే సఖి
నీలిమేఘము జూచ నా మది
నిలువునా నీరగును చెలియా!

నెమిలి పించము నీకుకాదే
నింపు నా మది దోచుకొనెనే
పండువెన్నెల, నిండు సరసులు
పాడుపడినటు దోచునే సఖి!

విరహబాధెటు నుపశమించునో
వేగ నా పతి వచ్చుటెప్పుడో
ఆదుకుని నాయార్తి మానిపి
అంతరంగము చేర్చుటెప్పుడో!



కృష్ణ

# చెట్టుకొక్కొక

చెట్టుకొక్కొక పూవుఁదెచ్చి
చేరి గోవిందుని భజింతము
అర్పణముగా సర్వ మతనికి
నలరి యిత్తము రావె! చెలియా!

పచ్చ పూవుల వన్నె లొలుకగ
స్వచ్ఛమగు సెలయేటి వెన్నెల
అచ్చరలవలె నాడి పాడుచు
యాలపింతము ప్రణయ గీతము!

విచ్చుపూవుల దండ దాలిచి
వేణువూదుచు విమల స్వరముల
రాసక్రీడల నాడి కృష్ణుని
రాగరసమున దేలరావే!

గ్రుచ్చి కౌగిలి ప్రేమతీగెల
మచ్చికలు ఏనాడొ కలవని
అచ్ఛమగు హృదితెరలు తెఱచి
నెచ్చెలీ, తెలుపుదము సఖునికి!

జ్యోతితో జ్యోతులను గలుపగ
ప్రీతిగల నిజ సఖుల మనుచును
అంజలులతో నర్పణలతో
నతని హృదిలో హత్తుకొందము!

దాసి

# ఆత్మ సతులము

ఆత్మ సతులను నావరించెడి
అఖిలపతివీ నీవె కృష్ణా
నీవె దిక్కని నమ్మియుంటిమి
నీవు దప్ప మఱెవరు శరణము?

కాఱుమబ్బులు యావరించిన
కటిక చీకటి వేళలందున
తమసు లణచీ, మహసులకు గొన
తరుణ నీవే గతివి పతివి!

కష్టసుఖములు మిట్టపల్లము
లెట్టి యాపదలైన మాపుచు
మానవత్వము మంచి మనసును
మాటిమాటికి దెలుపువాడవు!

మృత్యు పథమును మాపి అమృత
తత్త్వమునకు దారి యిది యని
సత్యపథమును జూపువాడవు
నిత్యనూతన విశ్వరూపా!

నిర్మలంబగు మనసు తోడుత
నీవె పతి యని చేరి వారము
అంజలుల గొని అర్పణలను గొని
అంతరంగము జేర్చుకొనరా!



కృష్ణ

# కలికి రావే

కలికిరావే, కొలికిరావే
కమల నయనుని మేలుకొలుపగ
కోటిజ్యోతుల కాంతు లొలికెడి
కోమలాంగుని కనుల జూడగ!

సరసులను స్నానములు జేసి
సరసిజములను కరము దాలిచి
భక్తితో గోవిందునకు మన
చిత్తముల నర్పింప రావే!

మధురమగు శుభ గీతములతో
మంజులంబగు నాదములతో
వేణు తాళ మృదంగ రవముల
విన్నవింతము హృదయ వేదన!

పక్షు లదె కలకలము జేసెను
భామరో, కవ్వముల ధ్వను లదె
తూర్పుకొండను వెలుగురేకలు
తోరముగ కనిపించె గనుగొను!

విప్పిచెబుదము, విన్నవింతము
వేయిజన్మల హృదయవేదన
కష్టగాథల కరుణగీతము
కాంత పాడుద మభినయంబున!

# కృష్ణు డెక్కడ

కృష్ణు డెక్కడ? కృష్ణు డెక్కడ?
కృష్ణు డెక్కడ నెచ్చెలీ?
మమత రేపి, మనసు దోచి
మాయమాయెను ప్రియసఖీ!

మల్లెమాలతి పొదల జూచితి
మావి కొమ్మల చాటు జూచితి
కలువ కొలుకుల, కడిమి చాటున
కాంత నే వెదకితి గదే!

సందుగొందుల రాచబాటల
సఖియ నే వెదకితి గదే
చల్ల లమ్మెడి వ్రేత భామల
మెల్లగా నడిగితి గదే!

మమత రేపుట యెందుకో మఱి
మనసు దోచుట యెందుకో?
మాయమై యిటు మదన జ్వాలల
మసల జేయుట యెందుకో?

వేల జన్మల బంధమే యిది
విడువరానిది ప్రియ సఖీ
అఖిల మతనికి కానుకలుగ
అతివ నే నర్పించితే!

## ముద్దు మోహనం

ముద్దు మోమును జూడ వచ్చిన
ముదితలమురా చిన్ని కృష్ణా!
సద్దు జేయక కరుణ జేకొని
పద్దుగా మ మ్మేలుకోరా!

ఇల్లు వాకిలి యెల్ల ధనములు
చెల్లుగా బంధువుల నొదిలి
మురళి స్వనముల లీనమగుటకు
తరలి వచ్చిన ముదితలమురా!

కొండలను కోనలను దాటి
కూర్మి నిను మది దలచు కొనుచును
అంద జేరితిమయ్య నీ దరి
యాదరింపగదయ్య కృష్ణా!

మురళి పాటకు తగిన రీతిని
మోద మలరగ నాట్య మాడగ
రాసక్రీడల రాగ సుఖలను
రమ్య! తేలగ వచ్చినారము!

తెల్లనీ వెన్నెల పువ్వుల
జల్లుతో దాగుడుల నాడుచు
చల్లనీ నీ హృదయ మందున
సఖుడ! దాగగ వచ్చినారము!

## ఆటవి యాటవి

అటవి యటవీ పిలువరమ్మా
పిలిచి పిలిచి తెలుపరే!
మనసులోని మధుర గీతిని
మంజులముగా బాడరే!

కృష్ణ! కృష్ణా! రమ్ము రమ్మని
కష్టముల వివరింపరే!
అల్లనాటి ప్రేమ గీతము
నలరి కిన్నెర మీటరే!

చిలుకలకు వలె పలుకు పలికి
చిన్ని కృష్ణుని జేరరే!
పలుకులను విని పరవశించే
పరమ పురుషుడు కాదటే!

వేణుగానపు లోలుడే సఖి
వేదవిదుడే నెచ్చెలీ!
నిఖిల మంతట నావరించిన
నీరజాక్షుడు కాదటే!

మోహనాంగుడు మొఱల విని తన
ముద్దు మోమును జూపునే!
నదిసముద్రము తేలియాడెడి
నావ తా దరి జేర్చునే.



కృష్ణ

# వేయి తీగెలు

వేయితీగెల వీణ మీటుచు
విభుడ వగు నీ దారి జూచుచు
ఆశ్రమవాటిక యందు వేచిన
యువతులమురా చిన్ని కృష్ణా!

నిండు జాబిలి పండు వెన్నెల
నింగి నేలలు జలక మాడగ
పుష్పవాటిక జేరవచ్చిన
పొలతులము నీ దయను వేడగ!

రాసక్రీడల నాడ వేడుక
రమణ! మే మిదె వచ్చినారము
మురళి పాటను వినెడి వేడుక
ముద్దు మోమును జూడ కోరిక!

రాత్రి గడచెను, ధాత్రి తెలతెల
రాగ మొప్పెడి సమయ మాయెను
అడవి వెన్నెల లాయె నాశలు
నడలు చుంటిమి నీదు రాకకు!

హృదయమం దిటు జేర నేలర?
మనసిని నీ విటు జీర నేలర?
విరహ వేదన జ్వాల ముంచుచు
వేణు! మ మ్మిటు నేచ నేలర?

## సర్వ జగములు

సర్వ జగములు ఎవని యందున
జన్మ స్థితి గతి లయము లందునో,
ఆ పరాత్పరు నంద నందను
మాశ్రయింతము నెచ్చెలీ!

జీవకోటికి శరణ మిచ్చెడి
జీవ జీవేశ్వరు డతండే
కరుణతో రక్షించు ఘనుడే
కలికి! కరుణామయు డతండే!

సకల శ్రుతి వేదములు పొగడిన
సర్వ మయుడే శాంతిరూపుడు
మునుల యోగుల యాత్మలందున
మోద మలరగ నిలుచువాడే!

ఆశ్రయించిన భక్తులను తా
నాదరించే భక్తి రూపుడు
ముక్తి నిచ్చే మూలపురుషుడు
రక్తితో మది విభుని పాడవె!

కరిని బ్రోచినవాడె ద్రౌపది
కష్టముల గడ దేర్చినాడే
అందమగు నానంద హృదయుని
యాత్మయందున నిలుపవే సఖి!



కృష్ణ

# వెన్నెలో

వెన్నెలా బయలందు జేరి
చిన్నికృష్ణుని జుట్టు దిరుగుచు
రాసక్రీడల నాడి పాడగ
రమణి రాగదవే!

కాలి యందెలు ఘల్లుమనగా
కలికి! కృష్ణుని కూడియాడుచు
నృత్త గీతము లాలపించి
భక్తి పాడుదమూ!

మల్లె మాలతి జాజిపూవుల
మధువు లొలికెడి కలువ పూవుల
హారములతో ప్రణతు లిడుదము
అతివ! కృష్ణునికీ!

వేణుగానము విమల ధ్వనులను
విశ్వరూపుని దివ్యరూపము
వినగ కనగా వేగ రావే
వేడు కలరగనూ!

భక్తితో నంజలి ఘటించి
రక్తితో పదముల భజింతము
చిత్తమును శ్రీ కృష్ణు జేరిచి
చింత వీడుదమూ!

# ఈ వసంతము

ఈ వసంతము నందు నామది
పన్నగీతము లొలికెనే!
మనసు మౌనము గాక మును నా
స్మరుని జేరగ కోరికే!

సంధ్య కాంతుల చక్కదనములు
సఖియ! నామది నిలిచెనే!
కాంతి లుప్తము గాక మును నా
కాంతు జేరగ కోరికే!

మలయ మారుత మధుర వీచిక
మగువ! నా మది వీచెనే!
వేడిగాడ్పులు గాక మును నా
విభుని జేరగ కోరికే!

చిగురుటాకుల పచ్చదనములు
చెలియ! నా మది విరిసెనే!
పండుటాకులు గాక మును నా
పతిని జేరగ కోరికే!

కోకిలకువలె మధుర నాదము
కోమలీ! గళ మొప్పెనే
గద్గదస్వర మగుటకును మును
కాంతు కలియగ కోరికే!



కృష్ణ

# ఎటు భరింతును?

ఎటు భరింతును కృష్ణ విరహము?
ఎటు సహింతును కృష్ణ తాపము?
గ్రీష్మ ఋతువున భీష్మమై మది
కీలగా రూపొంచెనే!

మల్లె మాలతి మంచి గంధము
మదకి వేదన గూర్చెనే సఖి!
మలయ పవనపు మందవీచిక
మగువ! జ్వాలలు రేపెనే!

వెన్నెలలు పెను వేడి గాడ్పుల
చిన్నెలై కనిపించెనే సఖి!
పొదరిటిండ్లు, పూల శయ్యలు
పొగలు సెగలను గురిసెనే!

ఎంతగా మది వేడుకున్నను
నుంత రాదే కరుణ స్వామికి
పంతములు చాలించి నను తన
అంతరంగము జేర్ప మనవే!

వేడి గాడ్పులు చల్ల నగునా?
విరహతాపము సన్నగిలునా?
కాంతు కౌగిలి భాగ్యమున నే
కటిగి సుకృతి నౌదునా?

# నీలి మబ్బులు

నీలి మబ్బులు పెల్లురేగెను
నిండు వానలు కురియ సాగెను
చెల్లి! నే నెటు ఓర్తునమ్మా?
చిన్ని కృష్ణుని విరహమూ!

ఉరుము లురిమెను ఫెళఫెళమ్మని
మెరుపు మెరిసెను ధగధగమ్మని
నిండె సరసులు నీటిధారల
నిండి నదు లుప్పొంగెనే!

మనసు తెరలను మెదిలినటులగు
మదిని కదులుచు పలికినటులగు
నాటి! దూరమునుండి మురళీ
నాదములు వినిపించునే!

వనమయూరము లాడ సాగెను
వానకోయిల పాడసాగెను!
మనసుపాటున స్వామి విరహము
మమత పెల్లున రేగెనే!

వర్ష ఋతు వెటు గడచునో నా
వరుడు తా నెపు డొచ్చునో!
వర్ష జల ధారలకు వలె నను
హర్షమున పులకించు టెపుడో!

కృష్ణ

# నీలి మబ్బులం

నీలిమబ్బులు మాయమాయెను
నిండు వెన్నెల దిశలు నిండెను
అందమగు జాబిల్లి వలె నా
సుందరుం డెపు డొచ్చునో!

కలువ భామలు కాంతు లొలుకుచు
కలకలమ్మని హాస్య మాడెను
నిండు కొలనుగ నాదు హృదయము
నీటు గులికే దెన్నడో!

అమల విమల నదీ తరంగము
లట్లు సొబగుల వెన్నడో
కొండ కోనల నీటి వాయల
కూర్మి గల గల లెన్నడో!

రెల్లు పూలకు వలెను నా మది
పల్లవించుట యెన్నడో
దిశలు రంగులు చిందు నటు నే
దీప్తి చెందుట యెన్నడో!

నా మనోహరు డొచ్చునాడే
నాకు పండువు నెచ్చెలీ
ఈ శరదృతు శోభలన్నియు
నింపు గావే ప్రియ సఖీ!

# మంచు కురిసే

మంచు కురిసే కాల మొచ్చెను
మదిని చింతలు హెచ్చెనే
కంటి నీరే జాలు వాలై
కాలువగ ప్రవహించెనే!

చిన్ని కృష్ణుని పలువరించుచు
సన్నగా నిట్టూర్చితే
పొగలు సెగలై దివిని భువినీ
పొలతి! మంచుగ మారెనే

విరహ గీతిక నాలపించుచు
వేల తీగెలు మీటితే
కలికి జడములు చేతనమ్ములు
కరుణ భాష్పము లొలికెనే!

ఆకులందున నలరె బిందువు
లలరె యణు యణు వందునా
ఆవరించెను నా విషాదము
అఖిల హిమ ఋతు వంతటా!

స్వామి దర్శన మొంద కోరిక
స్వామి సన్నిధి జేర కోరిక
మంచు తెరలను దాటి నా పతి
మధుర స్పర్శల నొంద గోరిక!



కృష్ణ

# చిగురుటాకులు

చిగురుటాకులు పండువారెను
చింతలన్నియు గూడుకట్టెను
ఆకు రాలెడి శిశిర మొచ్చెను
ఆదుకొను కృష్ణా!

చిగురుటాకుల చిద్విలాసము
సొగసు పూవుల పరిమళమ్ములు
మాసిపోయెను మధుర హాసము
మధుర జీవనమూ!

నదుల తరగలు తూగిపోయెను
ఝరుల గల గల లంతరించెను
ప్రకృతి రంగుల కోక వెల వెల
వికృతి చెందెనుగా!

పికిలి పిట్టల యీల పాటలు
ప్రేమ పక్షుల మధుర లాస్యము
చిత్రముగ భువి మాసిపోయెను
చితికె నా వలెనే!

ఎన్నొ జన్మలు గడచిపోయెను
వన్నె తరిగితి యాకు రాలుచు
వన్నెలాడా, చేయి జాచితి
వలపు దీర్పుమురా!

# మాట దప్పిన

మాట దప్పిన వాడ వవురా
మంచిదా? యీ అంద చందము?
సతుల నిటు వేదనల ముంచితి
చాలురా కృష్ణా!

రాగి యాకుల వలెను గల గల
రవలు చేయుచు రాత్రి యంతయు
నీదు రాకకు నెదురు చూచుచు
నిలిచి యుంటిమిగా!

నింగి చుక్కల వలెను నిలిచి
నీదు దర్శన భాగ్య మొందగ
ఎదురు తెన్నులు చూచి చూచి
వ్యధల క్రుంగితిమి!

కడలి తరగగ కదిలి పరువిడి
గాంచగా నీ మధుర రూపము
దరిని దాకుచు విరుగు నల వలె
తల్లడిల్లితిమి!

రాసక్రీడకు వత్తునంటివి
రావు గద నీ మాట చొప్పున
వేదనల నీ సతుల నేచగ
వేడు కగునటరా?



కృష్ణ

# అడుగు నడుగున

అడుగు నడుగున హరిని దలచుచు
అతివ లందఱు రండి వేగము
మధుర గీతము లాలపించుచు
మంగళం బనుచున్!

సంజ తెలుపులు గాక మునుపే
సరసిజము లిల విడకమునుపే
హరతుల నంజలుల నిత్తము
నలరి కృష్ణునకూ!

సురలు మౌనులు రాకమునుపే
సుజన ప్రార్థన వినకమునుపే
భక్తితో చిత్తములు జేరిచి
రక్తి పొందుదమూ!

నల్ల కలువల కనులు తెఱచి
ఉల్ల మలరగ మనల జూచును
జన్మ జన్మల కలుష మడపగ
జల్లు వెన్నెలన్!

సరసిజములను పదములను నిడి
సరస భక్తిని పూజ సేతము
ఆత్మ నాత్మను గలిపికొమ్మని
యలరి వేడుదమూ!

దాసి

# పొగల సెగలను

పొగల సెగలను పొరలి యాడుదు
పొంగు సూనెల స్నానమాడుదు
కృష్ణ విరహము నాప నోపగ
కష్టమౌను చెలీ!

కనుల నాడెడి చిన్ని కృష్ణుడు
కంటికే బహు దూరమాయెను
మనసు నిలిచెడి మధుర మూర్తి
మాయ మాయె గదే!

మధుర మోహన మురళీ రవములు
మందుకే కఱవాయె చెవులకు
భావమున దోబూచులాడే
పని గోల్పోతిన్!

హృదికి వేరై మదికి వేరై
కదలి దూరము వేఱుబడితిని
పలుకు పాటకు దూరమైనా
పతిత నే నైతిన్!

పతికి వేరై బ్రతుక నేలా?
ప్రాణముల నెటు నిలుపనే సఖి?
వేయి శిఖలై విరహ తాపము
నేచసాగె సఖీ!



కృష్ణ

## పంజరములో

పంజరములో చిలుక బాధను
ప్రభున కేమని విన్నవింతును?
మనసు తోసలి మూఁగబాధను
మాధవుని కెటు దెలుపుదున్?

కడలి తరగల రొదల నెటువలె
కాంతు కెట్టుల మనవి సేతును?
ఆపరాని ఝరుల జల జల
లాత్మ విభు కెటు దెలుపుదున్?

కాఱుమబ్బుల మెఱుపు తీగెల
కలికి! నెటువలె పతికి జూపుదు?
ప్రళయమౌ పర్జన్య గర్జల
పతికి నే నెటు దెలుపుదున్!

రంగు రంగుల సంజ కెంపుల
పొంగు సొగసుల నెటుల జూపుదు?
మంద మారుత వీచి మాధురి
మహిమ పతికెటు జూపుదున్!

మనసు బాధను మౌనవేదన
మాధవుడు విని వచ్చునా సఖి?
అంత రంగమునందు జేర్చుక
నాదరించున నెచ్చెలీ?

# కొండ కోనల

కొండ కోనల కోకిలకువలె
కోరి పిలిచెడి చరణ దాసిని
వీణ వేణు మృదంగ ధ్వనులను
వేణు! నా పిలుపెటుల విందువు?

కోటి సూర్యుల కిరణ కాంతుల
కూడి తొలకెడి నీదు సొగసుల
చిన్ని దీపపు చిగురు కాంతులు
చేరునా నీ పాద సన్నిధి?

వైజయింతిని దాల్చినట్టి
వైభవోపేతుడవు స్వామీ
చిన్ని తుమ్మి పూవు దెచ్చితి
స్వీకరింతువ? పాదసేవకు?

ముక్తినిచ్చెడి స్వామి యనుచును
భక్తి వచ్చిన గోప కాంతను
ముచ్చటగ ముద్దిడుచు నను నీ
ముక్తి లోకమునందు జేర్పుము!

అఖిల జీవుల కాత్మ విభుడవు
ఆది మధ్యాంతముల నుందువు
అణువు పరమాణువును నను నీ
యాత్మ సన్నిధి స్వీకరింపుము.

కృష్ణ

# గడిచిపోయిన

గడిచిపోయిన గాథ లెందుకు?
నడిచిపోయిన కథ లవెందుకు?
నాటి స్మృతులను నెమరు వేయగ
నాతి యేమగునే?

పరమ పద్మము నందు నే నొక
పల్లవించితి మృదుల దళముగ
ఆ మహోదయ మంతరించిన
యతివనే చెలియా!

కోటి సూర్యుల ప్రభల దివ్యుని
కోమలీ! కిరణముగ నుంటిని!
కాలు చీకటి రాత్రినై యీ
గతిగ మారితినే!

గోపబాలుని సరస గూడుక
కూర్మి రాసక్రీడ సలిపిన
ఆ మనోహర గోపకాంతను
నైతి నీ గతిగా!

ఒక్క టొక్కటి విప్పిజెప్పిన
ముక్కలగు నా హృదయపేటిక
అక్క! నా పతి జాడ వెదుకుచు
నిక్క మీ గతి నుంటినే!

# తరళ దరహాసములు

తరళ దరహాసములు చిందుచు
తల్లియొడిలో పాప కనుగొన
మఱ్ఱియాకున పవ్వళించిన
మాధవుడు మది కొచ్చునే!

దోరగిలి చిఱునవ్వు లొలుకుచు
పుడమి ప్రాకెడి చిఱుత గనుగొన
కూర్మమై మందరను ధాల్చిన
కువలయేశ్వరు దలతునే!

ఒకటి రెండడుగులను వేయుచు
నూహ కందని సొబగు చిందెడు
బాలు కనుగొన పరమ వటుడని
భావములు మది పొందునే!

ఎన్ని జన్మల బంధమో యిది
ఎన్ని జన్మల వాసనో యిది
విడువకున్నది కృష్ణ విరహము
వెలది! యనుక్షణ మయినహా!

వర్షధారలు కురియు నటు లా
వరదు ప్రేమలు ఎప్పుడు కురియునో?
నిండునని నే పూల తెచ్చిన
నీవు గులికే దెన్నడో!

# కనుల బాష్పము

కనుల బాష్పము లొలుక బోకుడు!
కలకల ధ్వని సలుప బోకుడు!
గాఢ సంతాపమున మునిగిన
కాంతనమ్మా! కృష్ణ దాసిని!

కొండ కోనల జాలు వారెడు
బండలను ప్రవహించు సోనలు!
అందముల విడి నన్ను జూచుచు
నడలి కన్నీ రొలుక బోకుడు!

పద్మ పత్రములార! మానుడు!
బాధతో కన్నీటి ధారలు!
పుష్ప గుచ్ఛములార! మానుడు!
పొంగు మకరందములు! పుష్పొడి!

కలత జెందకుడమ్మ! పక్షులు!
అలత జెందకుడమ్మ! మృగములు!
తీవె కన్నెలు తీపి మావులు!
దీననౌ నను గనుల జూచుచు!

నాదు విరహ మగాధ సంద్రము
నా ప్రయాణ మనంత దూరము!
పతిని జేరగ విరహ మొలికెడి
సతిని! నే నొక కరుణ మూర్తిని!



కృష్ణ

# వాసక సజ్జిక

వచ్చె మధుర వసంత తరుణము
విచ్చె పూవులు తరులు, తీగెలు
కోకిలమ్మా పాడసాగెను
కోటిగీతములన్!

పూల పుప్పొడి పూల తేనెలు
మలయ మారుత మధుర వీచులు
వేల వన్నెలు దివిని భువినీ
పెలయ సాగెనుగా!

వన్నె వాసకసజ్జికనుగా
వలపు చిందుచు వేచియుంటిని
చిన్ని కృష్ణా! నీదు రాకకు
చెన్ను మీరుచునూ!

అలకలను సవరించి, కురులను
నలరి మల్లె లలంకరించితి
నుదుట కస్తురి, కనుల కాటుక
సదయ! నుంచితిని!

తారహారములన్ ధరించితి
తరుణ! నే నీ పూలవనమున
చిగురుటాకుల పూలసెజ్జను
చేర్చితిని నీకై!

దా సి

చిలుక పలుకుల నేర్చుకుంటిని
పికి కోకిల గానములను
హంస నడకల, నెమిలి నృత్యము
లలరి నేర్చితినీ!

చిత్రమును నర్పించ దలచి
వేచితిని యీ పూలవనమున
నీదు రాకకు నెదురు చూచుచు
నిలిచియుంటినిగా!

శక్తితో నీ పదము లంటి
రక్తితో నంజలి ఘటించి
ముచ్చటగ నీ హృదిని ముడివడ
మురియ కోరికరా!

జన్మ జన్మల విరహవేదన
జన్మ జన్మల వేఱుబాటును
అన్నిటిని తొలగించి కృష్ణా!
ఆదుకొనుమయ్యా!

# అలకలను

అలకలను సవరించుకొనుడో,
అందెలను రవళించి నడువుడు
పొన్న చాటున చిన్నికృష్ణుడు
పొంచియున్నాడే!

పట్టు పీతాంబరము దాలిచి
పరమ ఋషులకు దుర్లభంబగు
మధుర మోహన మురళి నూదెడి
మాధవుం డడుగో!

నెమిలి పింఛము నాట్య మాడగ
నీల ఘన శ్యామల సువర్ణుని
పజ్జ జేరి రాసక్రీడల
పాట పాడుదమే!

రంగు రంగుల వన్నె చీరలు
రమణు లందఱు వే ధరింపుడు
బొట్టు కాటుక దిద్దుకొను డిక
భూరి భూషలతోన్!

అంజలులతో గౌగలించి
ఆత్మ నాత్మల నొకటి జేసి
బంధనములను బాసి శ్రీ విభు
పైని వ్రాలుదమే!

దాసి

# కోకిలమ్మా

కోకిలమ్మా, పాట పాడకు,
కొసరి నా మది వ్యధల నింపకు
భంగమైనా ప్రేమ గీతిని
పాడబోకమ్మా

చిలుకతల్లీ, వలుకు పలుకకు,
చిత్రమగు ఆ కథలు చెప్పకు,
అల్లనాటి మధుర వర్తన
యెఱచి పలుకకుమా,

అల్లి బిల్లిగ కృష్ణు గూడుక
యాడినా యల రాసక్రీడల
నెమిలి తల్లులు నాట్యమాడుచు
నిలుపబోకండీ,

తెల్లనీ వెన్నెల రేకలు
జల్లి నను వేసింప బోకుము
చందమామా, నాటి రాత్రుల
తలపు దేకమ్మా,

పతిని వీడిన సతిని నేను
పలవరించుచు కృష్ణు దలచుచు
విరహగీతము వీణ మీటెడి
వెలదినే వినుడో,



కృష్ణ

# అరుణ సంధ్యలు

అరుణ సంధ్యలు రాకమునుపే
అంబుజంబులు విరకమునుపే
సారసాక్షుని మేలుకొలుపగ
సఖులు రాగదరే!

దేవ ముని బృందముల చేతను
దివ్య ప్రార్థన గాకమునుపే
ఆత్మవిభు నర్చింప రండీ!
యువతివ లందఱుసూ!

బాలకృష్ణుని కూడి యాడగ
బాల గోపాలకులు వత్తురు
ముందుగా మోహనుని ముద్దిడి
ముదము నొందుదము!

మేలుకొలుపుల పాట పాడి
మేళవించుచు సప్త స్వరముల
పదము లొత్తుచు పతితపావను
పజ్జ జేరుదమే!

ఎన్ని జన్మల పుణ్యమో యిది
కన్నెలారా! మనకు మనసున
చిన్నికృష్ణుని మధుర భక్తి
చెంగలించినదీ!

# పూచినవి

పూచినవి మందార సుమములు
పూల తేనెలు నొలుకసాగెను
మాధవుడు రాడాయెనే చెలి!
మనసు బరువాయెన్!

రాత్రి వెన్నెల సూదులాయెను
రమణి! నిద్దుర దూరమాయెను
గడియ గడియకు మూర్ఛలను నే
కలత బొందితినే!

చీమ చిటుకన చిన్నికృష్ణుడు
చేరవచ్చె నటంచు నెంచెద
పక్షి పలుకగ పైకి జూచెద
బాల కృష్ణుడనీ!

ఏటి సవ్వడి మురళి ధ్వని యని
మాటి మాటికి భ్రమలు చెందుదు
నీలి మేఘము జూచి మది గను
నిర్మలుం డనుచున్!

మగ్నమాయెను నాదు చిత్తము
మాధవునియం దేకమాయెను!
భంగమైనా మధుర ప్రేమల
బాధ నిటు లుంటిన్!

# చివురు టాకులు

చివురుటాకులు చిన్నవోయిన
చిత్రమగు వన్నెలను మాసిన
వాలిపోయిన తీవెలా నా
వన్నె తరిగినదీ!

వెన్నెలా కిరణములు జారి
చిన్నె లన్నీ తఱిగిపోయి
రాత్రి యమవస చందమామగ
రమణా! నే నుంటిన్!

మూగవోయిన వీణవలె నా
మోహ గీతము లాగి పోయెను
మల్లె పూవులు మంచి గంధము
మదికి విషమాగా!

నిన్ను దలచుచు నిలువు నిలువున
వన్నెలన్నీ తఱిగి పోయెను
మనసు నందున నిలిచి కులికెదు
మాటలాడవుగా!

బంధనము లన్నింటి విడివడి
బరువు భారము నీవె యంటిని
నింపుకోరా చిన్ని కృష్ణా!
నీదు కౌగిలినీ!

దాసి

# నిండు నది వలె

నిండు నదివలె కదులుచుంటిని
నీరధివి యగు నిన్ను కలియగ
అలల తరగల యందచందము
లందుకే స్వామీ!

తీయ మావిగ చిగురుటాకులు
తేనె లూరెడి పూ ఫలమ్ములు
అలరు టీ విధి యర్చనల నీ
కంప జేయుటకే!

కోకిలకు వలె పాట పాడుట
కోరి చిలుకగ పలుకు పలుకుట
మధురమగు నీ రూప గుణములు
మధన జేయుటకే!

గోప కాంతగ కోటిగీతల
కోరి విరహము జెందుటంతయు
ఆత్మ నాత్మగ జ్యోతి జ్యోతిగ
నైక్య మొందుటకే.

సృష్టితో సుగుణముల నన్నిట
జేరియుందువు చిన్ని కృష్ణా,
అమలమగు నా హృదయ కమలము
నందుకొను స్వామీ.



కృష్ణ

# జన్మ జన్మలు

జన్మ లెన్నో గడచిపోయెను
జన్మ లెన్నో దొరలిపోయెను
అల్లనాటి మధుర స్మృతు లవి
యటులె నిలిచినవీ!

చిర వసంతమునందు సుందర
సీమ పుష్పోద్యాన వాటిక
సరసి లోపలి కలువనై చెలి!
కథను నడిపితినీ!

మధుర మురళీ నాదమునకై
మఱచి సర్వము కృష్ణదాసిగ
రాసక్రీడల కృష్ణు గూడిన
రమణి నైతినిగా!

జ్యోతి నుండి జ్యోతి వేరై
ఆత్మ నుండి యాత్మ వేరై
నతని గూడగ నలమటించే
యతివనే నేనూ!

కలువనై కంఠమున నుండగ
చెలువనై చెంతను వసింపగ
మురళినై ప్రభు ముద్దు పెదవుల
మురియ కోరికలే!

# చిన్ని దీపము

చిన్ని దీపము వలెను మినుకున
వన్నె లేకను నొదిగి యుంటిని
ఎన్ని నాళ్ళిటు నీదు రాకకు
నెదురుచూచుటలూ!

స్నేహధారలు కఱిగి పోయెను
మోహ గీతము లాగిపోయెను
కాంతి తఱిగిన సంజ కెంపుగ
కరుణ నిలిచితినీ!

కొడులు గట్టితి, పుటులు చుట్టితి
కోటి కాంతులు మాయమాయెను
అడుగు పగిలిన ప్రమిదనై నే
నలత మునిగితినీ!

గాలి కల్లాడుచును రెపరెప
గాఢ నిద్రలు నావరించెను
సుడులు తిరిగెడి పడవ వలె నే
స్రుక్క చుంటినిగా.

ఆదరింతు వటంచు నమ్మితి
అఱచి యఱచి మూగబోతిని
అశ వదలక నలత జెందక
యటులె నిలిచితినీ!

కృష్ణ

# చీని చీనాంబరము

చీని చీనాంబరము లెందుకు?
చిత్రమగు మణి భూషలెందుకు?
కృష్ణవిరహము తోడ కుమిలెడి
కృష్ణదాసిని ఓ చెలీ.

కోకిలల కుహూ స్వరము లెందుకు?
గోరువంకల పలుకు లెందుకు?
వనమయూరము మధుర నాట్యము
వన్నె లవి నా కెందుకే?

మల్లె లెందుకు? మొల్ల లెందుకు?
మంచి గంధపు పూత లెందుకు?
మలయ మారుత మధుర వీచిక
మందహాసము లెందుకే?

వెన్నెలల పూవన్నె లెందుకు?
తిన్నెలల శృంగార మెందుకు?
మావి కొమ్మల మధుపముల శుభ
మధుర నాదము లెందుకే?

చిన్ని కృష్ణుని చేడెనై విడి
వన్నె తరిగితి, వలపు జిక్కితి
కన్నె, నను ప్రశ్నలను ముంచి
కలతబాటును జేయకే!

## భక్తులను ధర

భక్తులను ధర నుద్ధరింపగ
పరమ పురుషుడు యుగయుగంబుల
శక్తి నవతారముల నెత్తుచు
రక్తి గాచు గదే.

కోటి కోటి జగంబు లందున
కోటి కోటి జీవు లందున
మమత బెంచుచు సమత నెఱపి
మనుచువాడు గదే.

అణువు నణువున దివిని భువిని
అంతరిక్షము నంత నిండి
కనులపండువు గాగ ప్రకృతి
కలిసియుండు గదే.

అందమును నానంద మొలుకుచు
నాటగా లోకముల నడుపుచు
అఖిల జీవుల క్షేమ మఱయుచు
నలరువాడు గదే.

సర్వ మర్పణ జేసినట్టి
సఖియనే ఆ లోక విభునకు
చిన్ని కృష్ణుం డనుచు భక్తిని
వన్నె లెంచుదునే.

కృష్ణ

# పాడరే

పాడరే! శ్రీకృష్ణ గీతము
లాడరే! ప్రియ సఖియలార
జన్మ జన్మల స్నేహబంధము
చెన్ను మీరగనూ!

భక్తిమీరగ చేతులెత్తి
రక్తి నీ దాసుల మరంచును
సర్వ మీవె యటంచు చాటుచు
సరస గీతికలన్!

మధుర ప్రేమాలాపములతో
మంజులంబగు భావములతో
పతివి నీవని చిన్ని కృష్ణుని
భక్తి భావనలన్!

గుంపుగా గుమిగూడి దిరుగుచు
కోమలంబగు లలిత పదముల
చప్పటుల కోలాటముల శుభ
శ్రావ్య గీతికలన్!

విన్న వింతము! వేయి జన్మల
వింత విరహము పరమ పురుషున
కంకితము గావించి సర్వ స
మర్పణంబులతోన్!

# అఖిల పతికీ

అఖిల పతికీ సతిని నేను
అఖిల విభునకు వధువునే విను
జన్మ జన్మల చరణ దాసిని
సఖియ వినవమ్మా!

అతని దలచుట యతని వేడుట
యతని గీతము లాలపించుట
అతని రూపము నిలుపుటయె నా
యాత్మ కానందం!

మధుర భక్తిని మనసు నిలిపి
మాధవుని సేవించుటయె నా
పతిని జేరగ మార్గ మనుచును
మతిని నమ్మితినే!

కృష్ణ సాంగత్యమును బొందగ
అష్టకష్టము లందుచుంటిని
చిక్కిపోతిని కలువ కాడగ
అక్కా! వినవమ్మా!

నాతి, నావలె నతడు గూడను
నలిగి విరహము జెందునా మరి?
పతికి లేని మధుర ప్రేమలు
సతి కి వెక్కడివో?



కృష్ణ

# భక్తితో

భక్తితో భగవంతు దలచుచు
భాగవతులను ననుసరించుచు
ముక్తి కొఱకై మూల పురుషుని
రక్తి బాడుదమూ!

అతని లీలల నాడి పాడుచు
యతని కథలను స్మరణ సేయుచు
మాధవున కంకితము గా దన
మాన ప్రాణములనే!

అతని రూపము లతని గుణములు
అతని తీయని మధుర ప్రేమలు
అణువు నణువున నలరు నాథుని
నాత్మ దలచుదమే!

అతని నామములను జపింతము
అతని మూర్తిని పూజ సేయుము
అతని మనసున నిలిపి కొందము
నాత్మ దలచుచునూ!

కరుణతో గాపాడునే సఖి
కష్టముల గడదేర్చునే చెలి!
మధుర ప్రేమల యమృత జల్లుల!
మనల పులకించున్!

దాసి

# మల్లె మాలతి

మల్లె మాలతి పొన్నలారా
మాధవుం డెటు పోయెనమ్మా?
మానసముల హరించి వచ్చెను
మగువ లందఱివీ!

మనసులో దాగుతల నాడి
మధుర మోహన మురళీ నాది
మమ్ము మూర్ఛల ముంచి వచ్చెను
మాధవీ! వినవే!

రాసక్రీడల మమ్ము దేలిచి
రమ్యమగు క్రీడలను ముంచీ
పూల పొదలను మమ్ము విడిచి
పోయె కనుమఱుగై!

క్షణము తాళగలేము తల్లీ
సరసిజాక్షుని పొందు విడివడి
వేయి తరగల పోటు పాటుల
విరహ సంద్ర మిదీ!

ఎచట నిలిచెనొ? యెచట దాగెనొ?
ఏమి చెప్పెనొ దెలుపరమ్మా?
బాలకృష్ణుని జాడ దెలిపిన
ఫలితమగు మీకున్!



కృష్ణ

# సఖియరో

సఖియరో అటు చూడవే ప్రియ
సఖియరో ఇటు చూడవమ్మా
మధురమోహన మూర్తి నను విడి
మాయమాయె గదే!

మురళి నూదుచు నుండ కృష్ణుడు
మోద మలరగ నాట్యమాడుచు
కనులు మూసితి పరవశించి
కాంత డేగె నెటో!

చెట్టు పుట్టల చేల వెదకితి
చెన్నుగా పూపొదల వెదకితి
వీధులన్నీ వెదకి వెదకీ
వేసరిలితి గదే!

కొండ కోనల మాటు వెదకితి
కోకిలను బాసాడి యడిగితి
అడవి పులుగుల నడిగితిని చెలి
నుడువ రాకరైనా!

విరహ బాధ లివెట్టు లోర్చుదు
వేయి సూదుల పోటులాయెను
నీరజాక్షుని జాడలను గని
నిలుపు ప్రాణములన్!



దా సి

# చుక్కలారా

చుక్కలారా! రిక్కలారా!
సుందరుం డగు చిన్ని కృష్ణుడు
ఏచట దాగెనో? యెచట గలడో?
అచటి కేగెద దెలుపరే!

ఏటి యొడ్డున యిసుక తిన్నెల
నీటి తరగల చల్లగాలుల
ప్రేమభామల ప్రీతి కౌగిలి
చేత జిక్కెనొ దెలుపరే!

పొన్న చెట్టుల గుబురు వెన్నెల
పొందుగా గోపికల గూడుచు
మురళి నూదుచు రాసక్రీడల
మోదమున తా మునిగెనా?

పూలతీగెల చాటు దాగెనొ?
పూల పొదలను దాగెనేమో?
కదిమి చెట్టుల గుబురు కొమ్మల
కొంతు డటు తా దాగెనా?

ఇచట నను విడి మురళికృష్ణుడు
ఎచటి కేగెనొ కానబడదే
చిన్ని చుక్కలు వెదుకరమ్మా
చిన్ని కృష్ణుని జాడలన్!

కృష్ణ

# కోకిలా

కోకిలా! నా పతిని వెదకుము
కోమలంబగు నీదు ఛాయలె
నిండు చందురు నెమ్మొగంబే
నెమిలి పింఛముతోన్!

పట్టు పీతాంబరము దాల్చును
పరగ కస్తురి తిలక మొప్పను
వక్షమున కౌస్తుభము వెలయును,
వన్నె చిన్నెలతోన్!

కరమునన్ మణి కంకణమ్ములు
కంఠమున ముత్యాల పేరులు
విశ్వమోహన మురళి కరమున
వెలయువాడు గదే!

వైజయంతీమాల తొడుత
విజయముల జేకూర్చు వానిని
గోపకాంతలు కూడియుండెడి
గోప బాలుండే!

పతిగ నే వరియించి తతనిని
సతిగ నను వరియించి నాడే
అతని జాడలు వెదకి దెలుపుము
అతివ కోయిలరో,

# జగతి యందలి

జగతి యందలి జీవ జనములు
సర్వ మాతని చిద్విలాసము
అతని యాజ్ఞల నఖిల జగములు
నలరియుండు చెలీ,

అణువు నణువును నతని సృష్టియె
అణువు నణువున నతడె యుండును
అతడు లేనిది లోకమందున
అతివ, లేదుగదే,

అందుకేనే యతని పేరున
యిందుకేనే యతని పదముల
అంజలులతో నర్పణంబని
యంటినే చెలియా,

అతడు ఇచ్చినదే గ్రహింతును
అఖిలమని నే మది దలంచుదు
ఇతరులను గని రోస మందను
ఇంతి కోరికలన్,

అతని చేతిని యాటబొమ్మను
అతని సైగల నే నటింతును
అతని యాజ్ఞల ధిక్కరింపని
యతివనే చెలియా,



కృష్ణ

# అభిసారిక

అల్లనాటి మధుర రాత్రుల
నలరి నే నభిసారికనుగా
కృష్ణుతో నేకాంతమున నే
క్రీడ సలిపితినే!

తెల్లనగు వెన్నెలల రాత్రుల
తెల్ల చీరలు నే ధరించుదు
తెల్లనగు మల్లెలను స్వామిని
చేరి కూడితినే!

నల్లనగు చీకటుల రాత్రుల
నల్ల వలువలు నే ధరించుచు
నల్ల కలువల దాల్చి నా విభు
నాతి! కలిసితినే!

కంకణాల్ మణిభూషలను విడి
కాళ్ళ యందెలు తీసి దాచితి
ముందు వెనుకలు చూచి నడిచితి
ముద్దు కృష్ణునికై!

చెట్టులను పుట్టలను దాటి
చెలియ! బృందావనము నందున
కడిమి చాటున మల్లె పొదలను
కాంత జేరుదునే!

ముద్దుకృష్ణుడు ముచ్చటలతో
ముదిత! నను తన హృదిని జేర్చును
మురళి నూదును, నాట్యమాడును
మోహపాశములన్!

అత్తమామల కనులు గప్పుచు
భర్త నిద్దుర బోవనిత్తును
చిత్తమున హరిభక్తి నింపుచు
చెలియ! బోవుదునే!

వేగుచుక్కుదయింపగా నే
వేగమే నే మఱలివత్తును
సూర్య చంద్రుల రాత్రి బవళుల
సుదతి! తిట్టుదునే!

అల్లనాటి మధుర ప్రేమను
అతివ! కృష్ణుడు మఱచిపోయెను
పలవరించుచు బ్రతుకుచుంటిని!
పడతి! యా కథలన్!

## కలహాంతరిత

మనసు మనసున మెలసి యుంటిని
మాధవునితో కలసి యుంటిని
ఏల విడివడి యిటుల వచ్చితి
నెఱుగనోయమ్మా!

అధిక ప్రేమల నాటుపోటుల
నైతి నే కలహాంతరితనుగ
వేఱుబడి యిటు విరహ బాధల
ప్రేమ లందితినే!

చంద్ర కాంతులు సూదులై మది
చెండ సాగెను విషమ బాధల
మలయవీచిక వేడి గాడ్పుగ
మాఱెనోయమ్మా!

చందనపు లేపనము విషముగ
బొందె ము త్తెపు హారములును
కలువ తామరపూలు కనులకు
కలత జేయుగదే!

కలహ మెపు డెటు లంతమగునో!
కలిసి నాపతిఁ గూడు టెపుడో!
తప్పు నాదని విప్పి జెప్పవె
తరుణి! కృష్ణునితోన్.

## దేవ ముని బృందములు

దేవ ముని బృందములు నిను మది
దేవదేవుగ, జన్మ రహితుగ
ఆదిదేవుగ నాశ రహితుగ
నలరి మ్రొక్కెదరూ,

ఆత్మ తత్త్వం బనుచు దెలియుచు
నఖిలమును నీవే యటంచును,
పరమ భక్తిని పరమ హంసలు
ప్రణతు లిచ్చెదరూ,

అచలు డనుచు నగోచరుండని
యఖిల మౌనులు ప్రస్తుతింతురు
పూర్ణపురుషుడ వనుచు నిత్యము
పూజ సేయుదురూ,

గోపబాలుడ వనుచు పేరిడి
కోరి వరియించితిని స్వామీ,
మధుర భక్తిని మమత ప్రేమల
మదిని నిలిపితినీ,

అంతరిక్షము రిక్క లెన్నో
అఖిల జగములకాత్మవిభుడవు,
కోరి నను మన్నింపలేవా?
కూర్మి మన్ననలన్!

# విరహ బాధలు

విరహబాధల వ్యధల నందుచు
వేయి శిఖలను పొరలుచుంటిని!
బాల కృష్ణుని కెదురు చూచెడి
పడతినోయమ్మా!

మేఘమాలను కబురు లంపితి
మింటి చుక్కల దెలుప మంటిని
చందురునితో వార్త లంపితి
సఖియ! నా పతికిన్!

చల్ల గాలుల మెల్ల మెల్లన
వల్లభునకును ప్రేమ లేఖల
అల్ల నల్లన నివ్వ మంటిని
యతివ! ప్రార్థనలన్!

చిలుక కోకిల గోరువంకల
పిలువగా నంపితి గదమ్మా!
తెలుగు పిట్టల తెలుగు బాసను
దెలుపమంటినిగా!

కృష్ణ విరహముచే కృశించితి
కష్టములతో మునిగి పోతిని!
ఇష్ట సఖు డెపు డొచ్చునో నా
కష్టములు విడునో!

# మాధవుడు

మాధవుడు తా వచ్చు ననుచును
మబ్బు కన్నెలు వార్త దెచ్చెను!
అందమగు వనకన్య లంతా
యలరి వినుడమ్మా!

చెట్ల గుబురులు తీవె కన్నెలు
చిత్రముగ చివురులను పూవులు
కనుల వందువు చేసి స్వామికి
కానుకల నిడుడీ!

సంజ కెంపులు! సరసిజములు!
చక్క నగు మందార తీవెలు!
స్వామి రాకను తెలియజేయుడు
జగతి కంతటికిన్!

రామ చిలుకలు, రాజహంసలు
రమ్యమగు పలుకులను పలుకుడు
పాడవమ్మా కోకిలలమ్మా!
పరమపద గీతి!

మేఘ మాలికలార! కురియుడు!
మిధునరాశులు నందమొందగ
పొంగి సరసులు స్వామి కెదురుగ
పూర్ణ కుంభములన్!

కృష్ణ

సాగరములు! నదీనదంబులు!
చక్కనగు రత్నాల దంతెల
నిండు మనసున యర్చనలతో
నీటు గులకండీ!

దేవకాంతలు! దివ్య పురుషులు!
దివికి భువికిని తోరణముగా
సప్తకాంతుల యింద్ర ధనుసును
రక్తి కట్టు డికన్!

తళుకు తారలు ముగ్గువెట్టుడు!
బెళుకు చంద్రుడు హారతిచ్చును!
పిక సమూహము పాటపాడుడు
ప్రీతి గీతములన్!

తళతళలు తళుకొత్త మెఱుపులు
తారహారము లిడుడు స్వామికి!
మేళ తాళ మృదంగ ధ్వనులను
మింట మొఱయండీ!

విరహ గీతము, విన్నపములు
విభుడు వినెనని విస్తరముగా
మబ్బు కన్నెలు స్వామి రాకను
నుబ్బి చెప్పెనుగా!

స్వాగతమ్మని నేను పలుకగ
స్వాగతమ్మని మీరు పలుకుడు!
మంగళంబని యనగ మీరలు
మంగళం బనుడీ!





కృష్ణ